విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 21, జూన్ 2023

నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : నకిలీ పత్రాలు సృష్టించి నిండు ప్రాణం కోల్పోవడానికి కారణమైన రెవెన్యూ అధికారు లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఆయన మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. అనంతలో కబ్జాకోరుల ఆగడాలు, దౌర్జన్యాలు అంతు లేకుండా ఉన్నాయన్నారు. రెండు రోజుల క్రితం తుమ్మల వంశీ సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకోవడమే ఇందుకు నిదర్శనమని ఏకరువు పెట్టారు. ఘటన నేపథ్యంలో బుల్లెట్ బాబా, సర్దార్, ఖాసీంలను అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్ పంపడం జరిగిందన్నారు. ఇందులో రెవెన్యూ ఇన్స్ పెక్టర్ విష్ణు పరారీలో ఉన్నట్టు సమాచారం తెలిసిందన్నారు. బుక్క రాయసముద్రం మండలానికి చెందిన విఆర్ఓ అనంతపురం ఇన్చార్జిగా ఉంటూ నకిలీ వంశవృక్షం సృష్టించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కురుగుంట వద్ద 5 ఎకరాల 68 సెంట్ల భూమిని రెవెన్యూ అధికారులు గోల్మాల్ చేసి దొంగ రికార్డులు సృష్టించడం జరిగిందన్నారు. ఆర్ఐ,విఆర్వోల ప్రమేయం ఉందని స్పష్టంగా తెలుస్తోందని ఇందులో అధికార పార్టీ నాయకుల హస్తముందని స్పష్టం చేశారు. ఇన్చార్జి విఆర్ఓ ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కక్కలపల్లి పొలం సర్వేనెంబర్ 10లో 3 ఎకరాల 74 సెంట్లు కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు వెంగమ నాయుడు, కుమారుడు రామాంజనేయులు ,అజయ్ కుమార్ భూమిని సైతం ఆన్లైన్లో ఎక్కించి నకిలీ పత్రాలు సృష్టించడం జరిగిందన్నారు. అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయానికి సెలవున్నప్పటికీ రాత్రికిరాత్రి తారుమారు చేశారాన్నారు. 2021లో అప్పటి తహసిల్దార్ నకిలీ పత్రాలను తయారు చేసినట్లు తెలుస్తోందన్నారు. నకిలీ పత్రాలు సృష్టించి ఆన్లైన్లో ఎక్కించిన తహసిల్దార్ ను ఆ పత్రాలు పొందిన కబ్జాకోరులపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జిల్లాలో భూమి తగాదాలు, దౌర్జన్యాలు , బెదిరింపులు అధికమౌతున్నాయని పోలీసులు ఈ అంశాల పై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు చేయాలి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : లింగ నిర్ధారణ పరీక్షలు సరిహద్దు రాష్ట్ర ప్రాంతాల్లో జరగకుండా లింగ నిర్ధారణ పరిక్షల నిషేద చట్టం కఠినంగా అమలు చేసేందుకు రెండు రాష్ట్రాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మంగళవారం బళ్ళారి జిల్లాలో సమావేశం నిర్వహించారు. అనంతపురంజిల్లా,ఆరోగ్యఅధికారిడా. వీరబ్బాయ్, జిల్లా పీసీపీండట్యాక్ట్నోడల్ అధికారి డా. యుగంధర్ మాట్లాడుతూ బళ్ళారి, తుముకూరు, చిత్రదుర్గ జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅనంతపురం జిల్లాకు చెందిన మండలాల పరిధిలో లింగ నిష్పత్తి చాలా తక్కువగా ఉందని తెలిపారు. సరి హద్దుల్లోని గర్భవతులు సరిహద్దు ప్రాంతం అయిన ప్రక్క జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నట్లు అనుమానాలున్నాయన్నారు. ఇలాంటిసమాచారం బదిలీ చేసుకోవడం ద్వారా, కఠిన చర్యలు తీసుకోవడానికి అవ కాశం ముంటుందని తెలిపారు. బళ్ళారి జిల్లా. వైద్యాధి కారి డా. జనార్ధన్ మాట్లాడుతూ భ్రూణ హత్యల నిషేద చట్టం 1994 పకడ్బందీగా అమలు పరచేందుకు ఇరు రాష్ట్రాల ఆరోగ్య అధికార్లు కలిసి పనిచేయాల్సిన అవ సరం వుందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలునిర్వహించిన స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడమే కాకుం డా, డాక్టర్లపైచట్ట బద్ధమైనచర్యలు తీసుకోవాలని నిర్ణయి చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వీరాబ్బా య్, పిసిపి అండ్ టీ నోడల్ అధికారి డా.యుగంధర్, డెమోఅధికార్లు ఉమాపతి, త్యాగరాజు,హీరేహల్వైద్యాది. కారి శ్రవణ్కుమార్,బళ్ళార్లివైద్యాధికారి జనార్ధన్,బళ్ళారి కుటుంబ సంక్షేమఅధికారిపూర్ణిమాపట్టిమని,కుటుంబ సంక్షేమ అధికారి డా.రేఖ,జిల్లావైద్యాధికా.రంగనాథ్పాల్గొన్నారు.

ఎంఈఓగా మల్లికార్జున

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : మండల కేంద్రమైన బొమ్మనహాల్ ఎంఈఓగా మల్లికార్జున మంగళవారం ఎంఆర్సి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. చంద్రగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా ఉన్న మల్లికార్జునను పదోన్నతిపై ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంఈఓ ఉన్న తిమ్మప్పను వజ్రకరూర్ మండలానికి బదిలీ అయ్యారు. ప్రస్తుత ఎంఈఓగా మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మొదలైన విద్యను అందించడానికి కృషి చేస్తానని, మండలాన్ని విద్యాపదంగా ఉన్నత స్థానంలో నిలుపుతామని ఆయన పేర్కొన్నారు. ఎంఆర్సి సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధ్యాయులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

పాఠశాలల్లో జగనన్న ఆణిముత్యాలు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండలంలోని పాల్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహంతో పాటు సత్కారాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వమంగళం ఎంపిటీసి వేంకటేష్, మాజీ ఎంపీటీసీ ఓబులేష్, డిష్ వేంకటేష్, వైఎస్సార్సీపీ సిపి నాయకుల చేతులు మీదుగా పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - విడపనకల్లు : పశుబీమా పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్థకశాఖ డాక్టర్ నరేష్ కుమార్ అన్నారు. మండలంలోని గాజుల మాళ్లాపురం గ్రామంలో పశుబీమా పథకంపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, దుక్కి దున్నే పశువులకు బీమా చేసుకోవచ్చునని తెలిపారు. తెల్లకార్డు కలిగిన రైతులకు 80 శాతం రాయితీ, తెల్లకార్డు లేని వారికి 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు చెప్పారు. వ్యాధి వల్ల ప్రమాదం, ప్రకృతి వైపరీత్యాల వల్ల చనిపోయిన పశువులకు బీమా పొందవచ్చునని తెలిపారు. పశువులకు చికిత్స కోసం వైఎస్సార్ సంచార పశు వైద్య శాలను వినియోగించుకోవాలని సూచించారు. పశువుల చికిత్స కోసం టోల్ ఫ్రీ నంబర్ 1962నుసంప్రదించాలన్నారు. సిబ్బంది భీమ లింగా, శ్రీధర్, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్‌లో పడి విద్యార్థి మృతి

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : ఆడుతూ పాడుతూ అమ్మ చెల్లెలు తో కలిసి స్విమ్మింగ్ పూల్ కి వెళ్ళిన ఆరో తరగతి విద్యార్థి చరణ్ నీటిలో మునిగి ఊపిరాడక మృతి చెందాడు. మంగళవారం మధ్యాహ్నం పట్టణ శివారులలోని కంబదూరు బైపాస్ రోడ్డులో నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్‌కు తల్లి కామాక్షి, చెల్లెలు వైష్ణవితో కలిసి ఈతకు వెళ్లిన చరణ్ ప్రమాదానికి గురయ్యాడు. తల్లి చెల్లెలు గట్టుపై నుండి చూస్తుండగానేస్విమ్మింగ్‌పూల్‌లోమునిగిపోతూ కనిపించాడు. ప్రమాదాన్ని గమనించి చరణ్‌ను కాపాడుకునే లోగానే ఊపిరాడక కుమారుడు చనిపోయినట్లు తల్లి కామాక్షి కన్నీరు మున్నీరుగా విల పించింది. అప్పటి వరకు తనతో ఆటలాడుకుంటూ సరదాగా నీటి లోకి దిగిన అన్న చరణ్ ఇక తనకు తోడుగా ఉండడని తెలిసి చెల్లెలు వైష్ణవి గుండెలు పగిలేలా విలపించింది. రేయ్ చరణ్ లెయ్యరా అంటూ చెల్లెలు కన్నీళ్లు పెట్టడం అక్కడివారిని ఏడిపించి ంది. సంఘటన జరిగిన ప్రాంతాన్ని సిఐ తేజోమూర్తి పరిశీలించారు. సిమ్మింగ్ పూల్ యజమానిపై కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతు గర్జనకు తరలిరండి

విశాలాంధ్ర - శింగనమల : రైతాంగ సమస్యలపై ఈనెల 21న జిల్లా కలెక్టరేట్ ముందు రైతు గర్జన కార్యక్రమానికి తరలి రావాలని మండల పరిధిలోనిసలకం చెరువు, చీలేపల్లి, కొరిపల్లి ,గ్రామాలలో శాఖ సభ్యులతో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మధు యాదవ్, సీపీఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, సభ్యులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి కరపత్రాలు పంచుతూ ఈనెల 21న జిల్లా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మహా ధర్నా సందర్భంగా రైతులు కూలీలు తండోపతండాలుగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. తుంగభద్ర ఎగువ కాలువ హెచ్ ఎల్ సిని ఆధునుకీకరణ చేయాలని, హంద్రీనీవా కాలువ వెడల్పు మరొక సమాంతర కాలువ నిర్మాణాలు చేపట్టాలని, అప్పర్ భద్ర, నవలి, కర్ణాటక నిర్మిస్తున్నఅక్రమ ప్రాజెక్టు నిర్మాణాలను ఆపాలని, రైతులకు పంట నష్టపరిహారం,గిట్టుబాటు ధరలు,రైతు ఋణాలు మాఫీ ప్రకటించాలని, పృకృతి వైపరీత్యాలు, పాలకులనిర్లక్ష్యమువలన ఆత్మహత్య చేసుకుంటున్న రైతు కుటుంబాలకు 10లక్షల రూపాయల ఏక్స్ గ్రేషియా ప్రకటించాలని భూయాజమాన్య రైతులకు వర్తింపు సంక్షేమపథకాలన్ని, కౌలు రైతులకు వర్తింపచేయాలని తదితర రైతుల డిమాండ్ల పరిష్కారం కొరకు ఈ నెల21బుధవారము కలెక్టరేట్ దగ్గర జరిగే మహా ధర్నాకు జిల్లా వ్యాప్తంగా రైతులు,కౌలురైతులు కూలీలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కోనప్ప, నాగరాజు, చెన్నప్ప, తాతయ్య కులయప్ప, రామాంజనేయులు తిరుపాలమ్మ, పెద్దక్క రామాంజనమ్మ, నల్లమ్మ కుళ్లాయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2022 -23 సంవత్స రం పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులు చరిత 1000మార్కులకు గాను 536,రేణుక 521సౌమ్య 513మార్కులు సాధించి జగనన్న ఆణిముత్యాల అవార్డులకు ఎంపిక య్యారు. మంగళవారం ఆ విద్యార్థులకు ప్రిన్సిపాల్ సునీత,భారతి,పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి.రాజేష్, కమిటీ మెంబర్ గుర్రం రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రైజ్‌మనీ, మెడల్స్,ప్రశంసా పత్రాలు అందజేసిన సన్మానించారు. ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ..విద్యార్థులు బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పదో తరగతిలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలుగా ఎంపిక చేసి ప్రోత్సహించడం సంతోషకరమని తెలిపారు. చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాలుగా ఎంపికైన విద్యార్థులు భవిష్యత్తులో కూడా బాగా చదువుకుని పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు నుద్దేశించి ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు మాట్లాడారు. కురుగుంట నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చిన ప్రిన్సిపాల్ భారతిని సన్మానించారు.

పాఠశాలకు 10 వేలు విరాళం ఇచ్చిన విద్యార్థిని రేణు...: అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదివి జగనన్న ఆణిముత్యాలలో ద్వితీయ స్థానం సాధించిన రేణుక తనకు వచ్చిన ప్రైజ్ మనీ రూ. 2000తో పాటు తన తల్లిదండ్రులతో కలిసి సొంతంగా 8000 రూపాయలు కలిపి మొత్తం పదివేల రూపాయలను హాస్టల్లో తాగునీటి సౌకర్యం కొరకు విరాళంగా ఇచ్చారు. విరాళం ఇచ్చిన విద్యార్థినితో పాటు తల్లిదండ్రులను ప్రిన్సిపాల్,చైర్మన్ ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర - శెట్టూరు : మంగలవారం మండల పరిధిలో చెర్లోపల్లి గ్రామ సచివాలయం అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గౌతమి రికార్డులను పరిశీలించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాపగా చేపడుతున్న గ్రామ సచివాలయ వ్యవస్థను భాగంగా మండల వ్యాప్తంగా 13 గ్రామ సచివాలయంలో నిర్మాణాలు చేపట్టారు. దాదాపుగా రెండు సంవత్సరాల కావస్తున్నా కూడా అధికారులు నిర్లక్ష్యం వల్ల మండలంలో ఒక సచివాలయం కూడా పూర్తి కాకపోవడంతో పంచాయతీరాజ్ డిఈ రాజన్న పై అసహనం వ్యక్తం చేశారు. సిమెంట్ సప్లై లేకపోవడం వల్ల కాంట్రాక్టర్ పనులు చేయడం లేదని అధికారులు సమాధానం చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంత నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని గట్టిగా అధికారులు హెచ్చ రించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 50% కూడా రైతు భరోసా డబ్బులు రైతులకు పడకపోవడంతో వ్యవసాయ అధికారులు మందలించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు కూడా నేరుగా లబ్ధిదారుకు చేరాలని, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. గృహ నిర్మాణ కూడా మండలంలో వెనుక పడ్డారని, వాటి పైన కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు తెలియజేసింది. గ్రామ సర్పంచ్ కావేరి, జడ్పిటిసి సభ్యులు మంజునాథ్, ఆర్డీవో నిశాంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ డిఈ రాజన్న, డిఎల్‌డిఓ శంకర్, తహసిల్దార్ ఫణి కుమార్,ఎంపీడీవో మైథిలి, ఎంఈఓ శ్రీధర్, ఏఈ కాంచన, హౌసింగ్ ఏఈ ప్రసాద్, జేఈ సురేంద్ర ప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ, డాక్టర్ వేణు కార్తికేయ, ఏపీఓ రమేష్, వ్యవసాయ అధికారి సంధ్య కుమారి, ఆర్టికల్చర్ అధికారి గౌసియా బేగం, ఈఆర్‌డిఓ రఘురామరాజు, వీఆర్వో శ్రీనివాసులు, రాజు, పంచాయతీ కార్యదర్శులు రుద్రన్న, నరేష్ బాబు, అరవింద్, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీల ఖాతాలకు రక్షణ కరువు

విశాలాంధ్ర-రాప్తాడు : గ్రామాల అభివృద్ధి దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేద్దామని ఎంతోమంది ఉత్సాహవంతులు సర్పంచులుగా గెలిస్తే వైయస్ జగన్ ప్రభుత్వం సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. గ్రామపంచాయతీలో సర్పంచులకు నెలకొన్న సమస్యలపై మంగళవారం రాప్తాడు కార్యాలయం ఎదుట సర్పంచులు అర్ధనగ్న ప్రదర్శన చేయగా తెలవగా గాండ్లపర్తి సర్పంచ్ నరేష్ అరగుండు గీయించుకుని వినూత్న నిరసన తెలిపారు. వారికి మద్దతు తెలిపిన మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ గ్రామ పంచాయతీల జనరల్ ఫండ్స్, ఆర్థిక సంఘం నిధులపై రాష్ట్ర ప్రభుత్వ పెత్తనం తగదని...పంచాయతీల అనుమతి లేకుండా నిధులను బకాయిలకు జమచేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్ నిధులను పంచాయతీల అనుమతి లేకుండా బకాయిలకు రాష్ట్ర ప్రభుత్వం జమచేసుకోవడం శోచనీయమని, ఆ నిధులను ప్రభుత్వం వెంటనే తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీలో ఏ పనైనా సర్పంచ్ తీర్మానంతోనే జరిగేదని, ఇప్పుడు సర్పంచ్ సంతకం లేకుండానే నిధులు డ్రా చేయడం హాస్యాస్పదమ న్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ నిధులు రూ.8,660 కోట్లు సర్పంచ్‌లతో సంబంధం లేకుండా దారి మళ్లించు కున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించకుండా కేంద్రం ఇచ్చిన నిధులు కూడా మళ్లించడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. స్వచ్ఛభారత్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలన్నారు. పంచాయ తీల ఖాతాల నుంచి దారి మళ్లించిన రూ.8660 కోట్లను తిరిగి పంచాయతీల ఖాతాల్లోకి జమ చేయాలన్నారు. సర్పంచులకు,ఎంపీటీసీలకు రూ.15వేలు వేతనం ఇవ్వాలన్నారు. సర్పంచులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం వల్ల ఇప్పటికే ఐదు మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తెరగాలని...మా సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే మాకు కూడా ఆత్మహత్యలే శరణ్యమని హెచ్చరించారు. ఎంపీడీఓ సాల్మన్‌కు వినతిపత్రం అందజేశారు. సర్పంచులు సాకే తిరుపాలు, మిడతల శీనయ్య, ఉజ్జినప్ప, పసుపుల లక్ష్మీదేవి, నరేష్, మాధవరాజులు, ముత్యాలనాయుడు, బంగి మల్లేష్, పంచా యతీ ఛాంబర్ సభ్యుడు వేలూరు రంగయ్య, కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి, మరూరు గోపాల్, వెంకటేష్, ఇంద్ర, గంగలకుంట కిష్ట, రమణ, రాము, లక్ష్మన్న పాల్గొన్నారు.

నేడు రైతు గర్జన సభ

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : జూన్ 21న కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు గర్జన పేరుతో భారీ ధర్నా చేపట్టినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ చేయాలని ,హంద్రీ నీవా కాలవను వెడల్పు చేసి పదివేల క్యూసెక్కులకు పెంచి ,సమాంతర కాలవ నిర్మాణం చేపట్టాలని,కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టు కొప్పల్ జిల్లా నవలీ ప్రాజెక్టులను ఆపాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఇటీవల ఆకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని,గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట బుధవారం జరుగనున్న రైతు గర్జనకు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర - కూడేరు : మండల పరిధిలోని కొర్రకోడు జడ్పీ హైస్కూల్లో మంగళవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ద్వారా పదవ తరగతిలో పాసైన ప్రతిమ ద్వితీయ తృతీయ బహుమతి బహుమతి కింద 3,000 రూపాయలు, రెండు వేల రూపాయలు ఒక వెయ్యి రూపాయలను సుశాంత్, సంధ్య, బేబీ లకు స్కూల్ కమిటీ చైర్మన్ పెద్దక్క వైస్ కమిటీ చైర్మన్ గోపాల్, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, సింగల్ విండో కమిటీ చైర్మన్ గంగాధర్, కమిటీ కమిటీ పేరెంట్స్ కమిటీ మెంబర్ గంగాధర్,గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని పెంచులపాడు గ్రామ సర్పంచ్ కేశన్న ఆధ్వర్యంలో మంగళవారం వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. గ్రామ ప్రధాన వీధుల్లో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది అని సర్పంచ్ కేశన్న తెలిపారు.

పత్తి పంట పరిశీలన

విశాలాంధ్ర - యాడికి : మండల పరిధిలోని కేశవరాయుని పేట గ్రామంలో గుత్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట రాముడు, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మంగళవారం పత్తి పంటను పరిశీలించారు. కేశవరాయుని పేట గ్రామంలోని కొంతమంది రైతులు రాయలచెరువులోని మన గ్రోమోర్ సెంటర్లో ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసి విత్తనాలను పొలంలో నాటారు . నాటిన పత్తి విత్తనాలు 45 రోజులు కావస్తున్న కొన్ని మొక్కలు చిన్నవిగానే ఉండిపోవడం కొన్ని మొక్కలు ఎర్రగా మారి వాడిపోతుండడంతో ఆందోళన చెందిన రైతులు మండలంలోని స్పందన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారికి జిల్లా కలెక్టర్ అర్జీ అందజేశారు.స్పందించిన వ్యవసాయ అధికారులు కేశవరాయుని పేట గ్రామం వెళ్లి అర్జీలు ఇచ్చిన రైతుల పత్తి పంట పొలాలను సందర్శించి అలాగే రైతులకు విత్తనాలను అమ్మిన మన గ్రోమోర్ సెంటర్ ను తనిఖీ చేసి నివేదికను జిల్లా అధికారులకు పంపించారు . వ్యవసాయ అధికారులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

రోగులకు అందుబాటులో ఉండకపోతే చర్యలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రోగులకు అందుబాటులో ఉండకుండా విధులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అనంతపురం డీఎంఅండ్ హెచ్ వీరబ్బాయి, డీఐఓ యుగంధర్లు హెచ్చరించారు. మ ంగళవారం బొమ్మనహాళ్ ప్రాథమిక వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి సిబ్బంది. పనితీరుపై ఆరాతీశారు. సమయానికి విధులకు హాజరుకావాలని రోగులకు అందుబాటులో ఉం డకుండా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బందితో సమన్వయం ఏర్పాటు చేసుకొని, పనిచేసుకొని పోవాలని నోటిదురుసుతో కింది స్థాయి సిబ్బందిని మాట్లాడకూడదన్నారు. నాడు - నేడు పనులు ఎం.తవరకు జరిగాయని పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని స్థానిక వైద్యులకు సూచించారు. ఓపీ ఎలా జరుగుతుందని ప్రతి రోజూ అనుప్రతికి ఎంత మంది రోగులు వస్తున్నారని అరాతీశారు. ప్రస్తుతం మండలంలో జ్వరాలు, అతిసారవ్యాధులు వస్తున్న నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సలహాలు, సూచనలు, వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. వైద్యాధికారులు శ్రీలక్ష్మి, మల్లేశ్వరి, సూపర్వైజర్ యుగంధర్, యు డి సి నీలకంఠ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మటక బీటర్లు అరెస్టు నగదు స్వాధీనం

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్ : రాయదుర్గం పట్టణంలోని కనేకల్ రోడ్డు పక్కన కొండగుట్టపై ఆన్లైన్ మటకనిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసిన పట్టణ సీఐ లక్ష్మన్న తెలిపారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ నందు పట్టణ సీఐ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రాయదుర్గం పట్టణంలో ఆన్లైన్ మటక నిర్వహిస్తున్న వారిపై నిఘా ఉంచి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మటక ఆడే వారిని,మటక నిర్వాహకులను కట్టడి చేయాలన్న సంకల్పంతో పర్యవేక్షణ జరిపి మంగళవారం నలుగురుని పట్టుకున్నా మని, వారి నుండి లక్ష ఐదు వేలు నగదును స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. రాయదుర్గం పట్టణంలో ఇకమీదట మటక నిర్మూలనకు మా పోలీసు సిబ్బందితోఅన్ని చర్యలు తీసుకొని ఈ మటక నిర్మూలనను నివారిస్తామని తెలిపారు. ఈ మటక ఒకటికి ఎనిమిదింతలు అనే ఆశతో కూలీల నుండి పెద్ద పెద్ద ఉద్యోగులు మటక మహమ్మారికి బానిసలైఈకూపంలో పడి చాలా కుటుంబాలు నాశనమైనాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

ప్రపంచ రాజకీయాలలో భారతదేశ పాత్ర అంశంపై వకృత్వ పోటీలు

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురం ప్రభుత్వ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశపు జి20 దేశాల అధ్యక్షతను పురస్కరించుకుని " ప్రపంచ రాజకీయాలలో భారతదేశ పాత్ర" అను అంశంపై వకృత్వా పోటీలు మంగళవారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏసీఆర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ " ప్రస్తుత తరుణంలో ప్రపంచ రాజకీయాలలో మనదేశం కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, ప్రభుత్వ కళాశాల, విజయనగర లా కళాశాల, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల ఫలితాలను 28వ తేదీ జరిగే ప్రత్యేక సమావేశంలో విజేతలను ప్రకటించి బహుమతులు అందజేస్తామని కారనిర్వాహకులు తెలిపారు.

వీఆర్ఏకు గాయాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో వీఆరోఏ వన్నూరుస్వామికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని శ్రీధరఘట్ట వీఆర్ఏ వన్నూరుస్వామి విధినిర్వహణలో భాగంగా ఎల్బీనగర్ గ్రామశివారులో ఓ రైతు పొలంలో సర్వే ఉండడంతో భూసర్వే కోసం ద్విచక్రవాహనంలో వెళుతుండగా ఎల్బీనగర్ గ్రామంలో కుక్క అడ్డు రావడంతో ద్విచక్రవాహనం అదుపు తప్పి కిందపడి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. దీంతో స్థానికులు వెంటనే అంబులెన్స్ ద్వారా బళ్లారి విమ్సు తరలించారు. ఆరోగ్యం ఎ నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారని కుటుంబసభ్యులు అన్నారు.

పశుబీమాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాప్తాడు: పాడి రైతుల పశువులు మృత్యువాత పడినప్పుడు రైతు నష్టపోకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం వల్ల పరిహారం మంజూరు అయ్యేందుకు అవకాశం ఉంటుందని అనంతపురము డివిషనల్ పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వై.రమేష్ రెడ్డి తెలిపారు. పశుభీమా పథకంపై రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. బీమా చేసిన ఎస్సీ, ఎస్టీ పాడి రైతులు, బియ్యం కార్డు కల్గిన రైతులు లబ్దిదారుల వాటా కింద మూడేళ్ళ కాల వ్యవధికి గాను రూ.384 ప్రీమియం చెల్లిస్తే రూ.30 వేలు, మేలు రకం పశువులకు సంబంధించి రూ.192 ప్రీమియం చెల్లిస్తే రూ.15 వేలు పరిహారం వర్తిస్తుందన్నారు. అదేవిధంగా ఒక్కో గొర్రె లేదా మేకకు సంబంధించి ఏడాదికి రూ. రూ.36, రెండేళ్లకు రూ. 54, మూడేళ్లకు రూ.75 చొప్పున ప్రీమియం చెల్లిస్తే రూ.6 వేలు భీమా వర్తిస్తుందన్నారు. పథకం లబ్ది కోసం సంబంధిత రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమములో పశు సంవర్ధక శాఖ రాప్తాడు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. ప్రకాష్, ఎంపీడీఓ సాల్మన్, రాప్తాడు, పంపనూరు డాక్టర్ పి.దిలీప్ కుమార్, ఆత్మకూరు డాక్టర్ బి.తులశీరామ్ రెడ్డి, తోపుదుర్తి వెటర్నరీ డాక్టర్ డి.తేజస్విని, ఎం.బండమీదపల్లి డాక్టర్ యు.సోమేశ్వరి, ఏహెచ్ఏలు, గోపాలమిత్రలు, రైతులు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

IN THE COURT OF III ADL. DISTRICT AND SESSIONS COURT AT RAMANAGARA
MVC No: 124/2017
Petitioner : Shaik Sana Ulla S/O Shaik Nizam Uddin Aged about 30 years R/a near 2nd railway gate, 1st cross, Mahaboobnagar, Ramanagara town & district.
V/s Respondent : Vijaykumar and another
Notice to Respondent NO.1
Vijaykumar S/o N Bhojappa R/a no 1-36, Thippabattalapalli. Kothacheruvu city, Anantapur District Andra Pradesh state. (Owner of the vehicle Ford figo1.4 car Reg. No:AP-07-BD-2620)
Whereas the above named petitioners have filed the petition against respondents for seeking the relief for road traffic accident.
Take notice that the petitioner has filed the above case against you and other respondents for claiming compensation of Rs 15,00,000/- (Fifteen Lakhs only) for the above petitioner injured in the Road Traffic Accident, In RTA occurred on 30/08/2016 at about 1:15 AM In BM road, Arch hump, Vijayanagar, Ramanagara town, Ramanagara dist. You are by Summoned to appear before this Hon'ble Court in person or pleader on Day. 07/07/2023 of 11 AM, if you fail to appear the above case will be decided Exparte. Issued as per the orders and seal of this Hon'ble Court on this Day of 06.06.2023 with the seal of this Hon'ble Court
By order of the Court
Sd/- Chief Administrative officer
District and Sessions Court Ramanagara
Advocate for petitioner

రైతులకు విద్యుత్ సరఫరా సక్రమంగా పంపిణీ చేయండి

విశాలాంధ్ర – ధర్మవరం : మండల పరిధిలోని చింతలపల్లి వసంతపురం అనే గ్రామాలలో దాదాపుగా 500 మంది రైతులకు విద్యుత్ సరఫరా సరి అయిన సమయంలో పంపిణీ చేయాలని, ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యుత్ రూరల్ ఏఈ కు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి రమణ మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రమణ మాట్లాడుతూ రైతులకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో విద్యుత్ సరఫరా చేయడం వలన కూలీలు ఆ సమయంలో రావడానికి ఇబ్బందులు పడుతున్నారని, స్పెంకర్స్ మార్చడానికి కూడా ఇబ్బందికరంగా ఉందని వారు తెలిపారు. అంతేకాకుండా పొలముతో పాటు తమ ఇళ్లల్లో కూడా నీళ్లు పట్టుకోవడానికి మహిళలు కూడా ఇబ్బందులు పడుతున్నారని, పనుల నుంచి ఇళ్లకు వచ్చే సమయానికి విద్యుత్ ఉండడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున విద్యుత్ సరఫరాను ఉదయం 6:00 కు సరఫరా చేయాలని అధికారులను వారు డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో, రైతులను సమీకరించు కొని ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రామగిరి మండల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు విజయభాస్కర్, రైతులు కాటమయ్య, వెంకటేష్, మహేష్, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కొత్తచెరువు: అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొత్తచెరువు పొలంలో నల్లగొండ వద్ద ఉన్న 483 సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమి 163 ఎకరాలు ఉందని, అక్కడ ఇల్లు లేని వారు గుడిసెలు వేసి వారం రోజుల నుంచి వంటావార్పు చేసుకుంటూ నిరసన తెలపడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. నల్లగొండ వద్ద ఏర్పాటుచేసిన సమావేశానికి పెద్ద సంఖ్యలో ఇల్లు లేని నిరుపేదలు తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం మంజూరు చేస్తామని చెప్తున్నారు. కానీ అర్హులైన పేదలకు స్థలాలు ఇవ్వకుండా అనర్హులకు రాజకీయ పలుకుబడి ఉన్నవారికి స్థలాలు మంజూరు చేస్తున్నారు అన్నారు. పుట్టపర్తి ని జిల్లా కేంద్రంగా చేయడంతో ఇక్కడ చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు నివాసం ఉంటున్నారు. వారు అద్దె ఇంట్లో ఉంటూ బాడుగ చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు తక్షణమే ఈ ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంగాధర్, రమణ, వెంకటనారాయణ,కుళ్లాయప్ప పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ కోర్సులలో ప్రవేశాల కొరకు విద్యార్థుల అడ్మిషన్లు ప్రారంభమైనాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా విద్యను అందిస్తూ పట్టణములో ప్రత్యేకమైన గుర్తింపు కలిగిన పాఠశాల అని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ డిగ్రీ కోర్సులలో భాగంగా బిఏ,పొలిటికల్ సైన్స్, బీకాం, జనరల్, కంప్యూటర్ అప్లికేషన్, బిఎస్సి, ఫిజిక్స్ మేజర్, కంప్యూటర్స్ మైనర్ కోర్సులకు విద్యార్థుల నుండి అడ్మిషన్లను ఆహ్వానించడం జరుగుతోందని వారు తెలిపారు. అంతేకాకుండా మా కళాశాలలో విద్యార్థులకు నూతనంగా ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాలను కూడా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కళాశాలల వేళల్లో ఆర్టీసీ బస్సు సౌకర్యము, వసతి గృహ సదుపాయము, అదునాతమైన కంప్యూటర్ ల్యాబ్ విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈనెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు విద్యార్థులు నచ్చిన కళాశాలల ఆప్షన్స్ కూడా ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. జులై మూడవ తేదీన కళాశాలల కేటాయింపుతో అడ్మిషన్ల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. అర్హులైన ఆసక్తిగల విద్యార్థులందరూ ఈ నెల 25వ తేదీ లోపల మా కళాశాలకు గాని, సొంత మొబైల్ ద్వారా గాని, ఇంటర్నెట్ సెంటర్లో గానీ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు 944117709 లేదా 9885284443 కు సంప్రదించాలన్నారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర – హిందూపురం : పట్టణంలో ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల గేట్ మీటింగ్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ముఖ్యమంత్రి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెగ్యులర్ చేస్తామనే ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కార్మికులకు పనిముట్లు తక్షణం ఇవ్వాలని కార్మికుల పక్షాన ఏఐటీయూసీ రాజీలేని పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ కార్యదర్శి నవీన్, ట్రెజరర్ సురేష్, గౌరవ సలహాదారులు ముత్యాలప్ప, ఈరప్ప, ఉపాధ్యక్షులు బాలాజీ, కుల్లాయప్ప, వినోద్, సహాయ కార్యదర్శులు సిద్దమ్మ, మూర్తి, బాలాజీ పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి పనులు అడ్డగింత

విశాలాంధ్ర-నల్లచెరువు: మండల పరిధిలోని జోగన్నపెట రైల్వే గేట్

వద్ద రైల్వే అధికారులు నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో రైల్ అధికారులుకు పలుమార్లు విన్నవించు కున్నామని, కానీ ఎటువంటి స్పందన లేదని, ఆ బ్రిడ్జి నిర్మాణం జరిగితే పలుగ్రామాలు కి రహదారి ఎలా వెళ్లాలనిఅధి కారులు తక్షణమే సర్వే నిర్వహించి రహదారి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మా సమస్య పరిష్కారించుకుంటే జిల్లా కేంద్రంలో నిరసనలు వ్యక్తం చేస్తామని తెలిపారు. మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ రాజశేఖర్, శ్రీకంట రెడ్డి, తిరుపాల్ రెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసీపీ ఆగడాలను చట్ట పరంగా అడ్డుకుంటాం

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గంలో వైసీపీ నాయకుల ఆగడాలు అధికమయ్యాయని, వాటిని చట్టపరంగా, న్యాయపరంగా ఎదుర్కొంటామని తెలుపుతూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ కు మంగళవారం ఉదయం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే నేడు వైసిపి పార్టీ నాయకుల లక్ష్యము అయిందని, బత్తలపల్లి మండలంలో అరాచకాలు ఎక్కువ అయ్యాయని, సోమవారం రోజున చిన్న రామయ్య మృతి పై ఎస్సై కూడా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని తెలిపారు. ప్రజా ప్రతినిధి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అండతోనే ఈ ఆగడాలు జరుగుతున్నాయని వారు గుర్తు చేశారు. బత్తలపల్లి కోటి సూర్యప్రకాష్ బాబు, ఎస్ఐ లు, రెచ్చగొట్టి, హత్యా రాజకీయాలు చేయాలని చూస్తున్నారని వారు మండిపడ్డారు. ఎంత భయభ్రాంతులకు గురిచేసిన ప్రజల్లో ప్రజలు తిరిగి తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. బత్తలపల్లి పోలీసులు కూడా న్యాయ పక్షాన నిలవాలని హితవు పలికారు. ఈ సందర్భంగానే డీఎస్పీకి, ఎస్పీకి కూడా వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత, చట్ట వ్యతిరేకంగా ఎవరు చేశారో.. రెవెన్యూ అధికారులు కానీ, పోలీసులు గాని, రాజకీయ నాయకులు గాని న్యాయపరంగా చర్యలు తీసుకొని జైలుకు పంపుతామని తెలిపారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికుల యొక్క ఇళ్ల రిజిస్ట్రేషన్ కొరకు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచితంగా చేయిస్తామని తెలిపారు. వైఎస్ఆర్పిపి నాయకులు 60,000 లంచంతో అడగడం దారుణమన్నారు. కావున భవన నిర్మాణ కార్మికులందరూ కూడా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి, చిలకం సూర్యనారాయణ రెడ్డి, బోడుగల గిరిధర్ తుంపర్తి పరమేష్, అప్పు స్వామి పాల్గొన్నారు.

పలువురికి నగదు... పట్టణములోని ఎక్స్ ఎమ్మెల్యే స్నేహితుడు సికిందర్ భాష అనారోగ్యంతో ఉండడంతో పరామర్శించి ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల కింద 30 వేల రూపాయలను వారు అందజేశారు. తదుపరి సోమవారం రోజున బత్తలపల్లి లో వైఎస్ఆర్పిపి గుండాల దాడిలో చనిపోయిన చిన్న రామయ్య కుటుంబాన్ని కూడా పరామర్శించి, కుటుంబ ఖర్చుల కొరకు 50 వేల రూపాయలను అందజేశారు. తాను కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ రాజీనామా



విశాలాంధ్ర-ధర్మవరం : మున్సిపల్ వైస్ చైర్మన్-2 పెనుజూరు నాగరాజు సోమవారం తన పదవికి రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నకు అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నా రాజీనామా విషయములో ఎటువంటి ఒత్తిడి, ఇబ్బందులు, ఎవరి ప్రమేయం గాని లేదు అని తెలిపారు. కేవలం నా ఇబ్బందుల వల్లనే నేను ఈ వైస్ చైర్మన్-2 పదవికి రాజీనామా చేస్తున్నట్టు వారు ప్రకటించారు. తన రాజీనామాను ఆమోదించవలసినదిగా కమిషనర్కు కోరడమైనదని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక మండల పరిధి ఎం. కొత్తపల్లి చెందిన

వాల్మీకి మారుతి (37) అనుమానాస్పదస్థితిలో సోమవారం రాత్రి మృతి చెందారు. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మృతునికి పెళ్లి కాలేదని, వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, సోమవారం రాత్రి గొడవ పెట్టుకున్నారని, గొడవలు బలమైన దెబ్బలు పడి మృతి చెంది ఉంటాడని తెలిపారు. ఏం. కొ కొత్తపల్లి గ్రామంలో అనుమాదాస్థితిలో మృతి చెందిన సంఘటన స్థలాన్ని పెనుగొండ డిఎస్పి మహబూబ్ ఫీరా, పెనుగొండ సీఐ కరుణాకరన్, ఎస్సై నాగ స్వామి తో కలిసి మృతదేహాన్ని పరిశీలించి గాయాలను గుర్తించి మృతుని బంధువులను గ్రామస్తులులతో విచారణ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ బంధువులు దాడి చేయడంతో మృతి చెంది ఉంటాడని, మృతిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని ఎస్సై నాగ స్వామి తెలియజేశారు.

సాగు సాయం కింద ఎకరాకు 10,000 ఇవ్వాలి

విశాలాంధ్ర – పుట్టపర్తి : తెలంగాణ ప్రభుత్వ తరహాలో రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేలు సాగు సాయం కింద ఇవ్వాలని శ్రీ సత్య సాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం సమావేశం నిర్వహించారు. వేమయ్య యాదవ్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన వేరుశన వేతన కాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హంద్రీనీవా పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వంలో సబ్సిడీతో ఇస్తున్న డ్రిప్పు 90% సబ్సిడీతో ఇవ్వాలన్నారు. రైతు ప్రచార కార్యక్రమాలు ఈనెల 28 నుంచి 30 వరకు వివిధ పద్ధతులలో నిర్వహిస్తామన్నారు. జూలై మూడో తేదీ నుంచి అన్ని సచివాలయాలలో మెమోరాండం ఇవ్వాల న్నారు. జూలై 10 11 తేదీలలో తాసిల్దార్ కార్యాలయం వద్ద దీక్షలు చేపడతామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జూలై 17 18 19 తేదీలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. జులై 26 నుంచి 30 వరకు రైతు సమస్యలపై విజయవాడలో దీక్షలు చేపడతామన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హనుమంత రెడ్డి, జేవి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, ఇక్బాల్, గోవిందరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి చలపతి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చౌడప్ప, రామగిరి మండల కార్యదర్శి ముత్యాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా మేజర్ గ్రామ పంచాయతీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీలో పలు అక్రమాలకు నిలయంగా మారడంతో గ్రామంలో అభివృద్ధి పనులు స్తంభించబోయాయి. ఈ పంచాయతీకి సంవత్సరానికి ఒకటి న్నర కోటి వరకు ఆదాయం ఉన్న గ్రామంలో అభివృద్ధి మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ఇక్కడ పనిచేస్తున్న మేజర్ పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ కు మధ్య సత్సంబంధాలు లేకపోవడంతో పనులు చేయాలంటే నిధులు అవసరం ఉన్నందున బిల్లులు పెట్టడానికి ఆయన సహకరించడం లేదు. రెండు నెలలుగా కార్యదర్శి విధులకు అప్పుడప్పుడు వచ్చి గ్రామ సచివాలయం ఒకటిలో వచ్చి నామమాత్రపు విధులు నిర్వహించి వెళ్ళిపోతున్నారు. ఈయన అభివృద్ధి పనులకు సహకరించడం లేదని, ఈ కార్యదర్శి మాకు వద్దని. ఎమ్మెల్యేకి సైతం ఫిర్యాదు చేశారు. అలాగే డిపిఓ కి ఫిర్యాదు చేశారు. అయితే ఆ కార్యదర్శి తిరిగి రోజు హాజరవుతున్నారు. పంచాయతీ ఉద్యోగులవి, కాంట్రాక్ట్ పనులు చేసిన వారివి, తాగునీటి మోటార్ల మరమ్మతులకు పలు అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పలు రకాల బిల్లులు పెట్టాలని సర్పంచ్, కార్యదర్శిని పలుమార్లు కోరిన కూడా అందుకు ఆయన సహకరించడం లేదు. దీనితో పంచాయితీలో పాలన గాడి తప్పి గ్రామంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. పంచాయతీ కార్మికులకు రెండు నెలల నుండి బిల్లు పెట్టక వారు ఇబ్బందులకు గురవుతున్నారు. పూత వేటు దూరంలోనే జిల్లా కలెక్టర్, డిపిఓ ఉన్న కూడా రాజకీయ వత్తిళ్లతో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గ్రామంలో పాలన స్తంభించబోయింది. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

బాబు బస్సు యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర – అగళి : మడకశిర నియోజకవర్గంలో ఈనెల 26న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తలపెట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయాలని జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకోవడానికి అదేవిదంగా రానున్నా ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడానికి వస్తున్నారని, కావున మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు హాజరై బస్సు యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు.

టీడీపీ లోకి కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-తనకల్లు : అన్ని వర్గాల గౌరవానికి తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు అని కదిరి నియోజకవర్గం సమన్వయకర్త కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని గోల్లవారి పల్లి గ్రామంలో వైసిపి కి చెందిన 24 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన కందికుంట అనంతరం మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటిని వాటికి పరిష్కార మార్గం చూపే విధంగా వ్యవహరించి పార్టీ ప్రతిష్టతను పెంచి 2024లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడానికి కృషి చేయాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇస్తున్న సంక్షేమ పథకాలను సైతం తొక్కిపెట్టి వాటిని పేరు మార్చి అమలు పరచడానికి నాలుగు సంవత్సరాలు పట్టిందని, పెట్టిన ఆంక్షలు వల్ల పథకాలు ఎవరికి అందకుండా పోతున్నాయి అన్నారు. ఉదాహరణకు మైనార్టీలకు ఇచ్చే పెళ్ళికానుక ప్రతి వధువు పదవ తరగతి చదవాలన్నదే అన్నారు. రాష్ట్రంలో ఎస్సీలపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. రైతులను వైయస్సార్ ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు రాజారెడ్డి, శంకర్ నాయుడు, దేశాయి ప్రభాకర్ రెడ్డి, చిన్నప్ప, దుయినేపల్లి శ్రీనివాసులు, కనుకొండ శంకర్ రెడ్డి, కనుగొండ నరసింహ రెడ్డి, సుశీలమ్మ, శాంతమ్మ, శివరాం రెడ్డి, దేవేందర్ రెడ్డి, బాబ్జాన్, చెరువు నూర్జాన్, చెరువు మదారమ్మ, కొండకమర్ల రమేజా, కొండకమర్ల అమ్మాజీ, ఎస్సీ కుటుంబాలు మాజీ నెంబర్ నర్సింహులు, బంగోళ్ళ నరసింహులు, నల్లగుట్ల చిన్న బయన్న, కొక్కంటి గంగన్న, గొందిపల్లి గంగన్న, డి.ఎన్ బై భాస్కర్, ఎర్ర సాని చిన్న రంగప్ప, దుగినేపల్లి వినోద్ కుమార్, దుగినేపల్లి బయన్న, దుగినేపల్లి బై భాస్కర్ పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్ నగదు స్వాధీనం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ శివారు ప్రాంతంలో జూదము ఆడుతున్న 5 మంది జూదరులను మంగళవారం పట్టుకొని వారి నుండి 5100/- రూపాయలు జప్తు చేయడమైనద నీ ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు. అందరూ కూడా పెనుకొండ టౌన్ మారుతి నగర్ కి చెందిన వారు. వీరి అందరినీ రేపు కోర్టు పంపడం జరుగుతుందనీ తెలిపారు.

ప్రశాంతంగా ఏపీ గురుకుల ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-లేపాక్షి: మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలు శ్రీసత్యసాయి జిల్లా యందు మిగిలిన వున్న ఖాళీలకు మంగళవారం ఉదయం ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని జిల్లా కన్వీనర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. లేపాక్షిలో 5 సీట్లు ఖాళీలకు గాను 64 మంది విద్యార్థులు, గుడిబండలో రెండు సీట్లుకు 64 మంది, గుండుమలలో 11 సీట్లుకు 156 మంది, రొద్దంలో 18 సీట్లుకు గాను 167 మంది. రేగాటిపల్లిలో 4 సీట్లకు 23 మంది. పేరూరులో 9 సీట్లుకు 134 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసారన్నారు. అదేవిధంగా బాలికల గురుకుల పాఠశాలల్లో టేకుతోడులో రెండు సీట్లుకు 16 మంది. బుక్కపట్నంలో 6. సీట్లుకు 18 మంది. నసనకోటలో 8 సీట్లుకు 81 మంది విద్యార్థినులు హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి పంపిణీ

విశాలాంధ్ర-ఎన్‌పీకుంట : ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పథకం ద్వారా నగదు బహుమతులను పంపిణీ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ పై సమావేశం నిర్వహించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబివి పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం అందించిన నగదు బహుమతిని విద్యార్థులకు ఎంపిపి ఈటెరాము చేతులమీదుగా అందించడం జరిగింది. విద్యార్థులకు మెడల్ తో సత్కరించడం జరిగింది. ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ కోట్ల రూపాయలు వెచ్చించి నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి కార్పొరేటు పాఠశా లలకు ధీటుగా మౌలిక వసతులు కల్పింస్తోంది. ప్రతి పేద విద్యార్థికి ఉన్నత చదువు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్ లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆదినారాయణ, వైస్ ఎంపిపి కేశవరెడ్డి, సర్పంచ్ ఆంజినమ్మ, ఎంఈఓ లు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి, ఈఓఆర్డీ మనోహర్, ప్రధానోపాధ్యాయురాలు శిరీష, స్పెషల్ ఆఫీసర్ రూపారాణి, పాఠశాల కమిటీ చైర్మన్ టి.భాస్కర్, ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, మురళి, రహీం, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం వైసీపీ ధ్యేయం

విశాలాంధ్ర – గోరంట్ల : అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఒక ఆశయంతో ఆంధ్ర ప్రదేశ్ లో గతంలో ఎన్నడూ జరగని విధంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేసి చూపిస్తున్నారని పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు, ఈ సందర్భంగా మంగళవారం గోరంట్ల మండలంలోని కమ్మవారి పల్లి పంచాయతీలో గల ఎముకల గుట్లపల్లి, చోండూరి వాండ్లపల్లి, ఎర్రయ్య గారి పల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ను ముక్కలు చేసిన దేశంలోనే ఆదర్శవంతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని గ్రామ, వార్డు సచివాల వ్యవస్థను ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చి ప్రజల వద్దకే పాలన అందిస్తూ అవినీతి రహిత పాలనను ఆదర్శవంతమైన పాలనను అందిస్తున్నారని తెలిపారు. సర్పంచ్ చాపట్ల మణి శివ శంకర్ రెడ్డి, ఉపసర్పంచ్ రాజా, ఎంపీటీసీ సిరగం శ్రీనివాస్ రెడ్డి, వార్డు నెంబర్లు తో పాటు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యువనేత పాదయాత్రలో సంగా సుధాకర్

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో పుట్టపర్తి టిడిపి నాయకుడు సంగా సుధాకర్ యువనేత వెంట పాదయాత్రలో నడిచారు. విశాలాంధ్ర ప్రతినిధితో మంగళవారం ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి ప్రాంతంలోనారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. యువగళం పాదయాత్రతో టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం పెరిగినట్లు యువనేత నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యతనిస్తూ పార్టీ కోసం పని చేసిన వారికి అవకాశం కల్పించాలని యువనేత దృష్టికి తీసుకెళ్లినట్లు సంగా సుధాకర్ తెలిపారు. యువగళం పాద యాత్రలో ఉమ్మడి జిల్లాలైన చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూల్ జిల్లాలోను తాను యువనేత లోకేష్ వెంట నడిచినట్లు సంగా సుధాకర్ చెప్పారు. త్వరలో ప్రారంభం కానున్న టిడిపి బస్సుయాత్ర, పార్టీ బలోపేతం గురించి యువనేత కు వివరించినట్లు చెప్పారు.

టీడీపీ మ్యానిఫెస్టోను జనంలోకి తీసుకెళ్లండి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల కేంద్రంలోని ఇటీవల మహానాడు వేదికగా

టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే వాటిపైన టిడిపి కార్యాలయంలో మండల నాయకులు సెక్షన్ ఇంచార్జి లతో తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. అదేవిధంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఆరు అద్భుతమైన పథకాలను చంద్రబాబు తీసుకొచ్చారని, వీటిని జనంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలమనోహర్, మండల కన్వీనర్ కర్ణం ప్రభాకర్, రమేష్ బాబు, గోనుగుంట్ల విజయ్ కుమార్, చింతలపల్లి మహేష్, నరేంద్ర, చౌదరి, గోసల కృష్ణమూర్తి, గడ్డం మోహన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చికెన్ తిరుపాల్, తుమ్మల సూరి, కొలసాని చంద్రమోహన్, కృష్ణాపురం, సర్పంచ్ హరికృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర-ఎన్పీ కుంట: మాజీ ముఖ్యమంత్రివర్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యటనలో భాగంగా మంగళవారం బెంగళూరు నుండి అనంతపురం రోడ్డు మార్గాన విచ్చేస్తున్న సందర్భంగా కొడికొండ చెక్ పోస్ట్ వద్ద బి జే పి జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్ రెడ్డి, నాయకులు తో కలిసి స్వాగతం పలికారు. బిజెపి పార్టీ తరపున మొదటిసారి ఉమ్మడి అనంతపురంకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి బిజెపి నాయ కులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికేందుకు శ్రీసత్యసాయి జిల్లా వజ్రవాస్కర్ రెడ్డి పాటు విష్ణువర్ధన్ రెడ్డి ,కచ్చేటి రామ్మోహన్, షేక్ బాబ్జాన్, పేటి ఆంజనేయులు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

విద్యార్థులకు అవార్డులు పంపిణీ

విశాలాంధ్ర-హిందూపురం: మున్సిపల్ పట్టణ పరిధిలోని 28 వ వార్డు లో జగనన్న విద్యా కానుక ఆణిముత్యాల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం మంగళవారం నేతాజీ మున్సిపల్ హై స్కూల్ నందు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ డీ యన్. ఇంద్రజ, స్థానిక కౌన్సిలర్ మల్లికార్జున విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్,ఉపాధ్యాయులు, వైసీపీ నాయకులు చంద్రశేఖర్, రఘురాం, శివ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పశు బీమా పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ పశు వైద్యశాలలో



పశువుల బీమాపై అవగాహన సదస్సును మంగళవారం పశు వైద్యులు, సహాయ సంచాలకులు వీరభద్రయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల వయసు నుండి పది సంవత్సరాల వయసు కలిగిన ఆవులకు, మూడు సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వయసు కలిగిన బర్రెలకు, ఆరు నెలలు పైబడిన ప్రతి గొర్రెకు, మేకకు బీమా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, ఆహాస్, గోపాల మిత్రాలు పాల్గొన్నారు.